క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

పెదపాడు: మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతతో ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్‌సుందర్ సూచించారు. పెదపాడు మండలం వట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. అనంతరం రక్తహీనత ఉన్న విద్యార్థులకు పలు సూచలు చేశారు. మండల విద్యాశాఖాధికారి డీవీ రమణ, ప్రధానోపాధ్యాయిని ఎ.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎంఎం పురంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

భీమడోలు: పూళ్ల పంచాయతీ శివారు ఎంఎం పురం సచివాలయం 3 పరిధిలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు తెలిపారు. గ్రామ పరిధిలోని ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అయోధ్య అక్షితలతో ర్యాలీ

దెందులూరు: అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షితలను గురువారం రామాలయాలకు దెందులూరు రామదండు కమిటీ ర్యాలీగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు సుగ్గిశెట్టి నూకరాజు మాట్లాడుతూ డిసెంబర్ 20వ తేదీ వరకు అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షితలు రామాలయంలో ఉంచనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం అక్షితలకు హారతి, హనుమాన్ చాలీసా, రామనామ జపం భక్తులు చేస్తారన్నారు.

భూ హక్కు పత్రాల పంపిణీ

దెందులూరు: సానిగూడెం గ్రామంలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భూ హక్కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి వల్లే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. గ్రామంలో 29 మందికి భూ హక్కు పత్రాలను సర్పంచ్ శనపల్లి రామకృష్ణ (విష్ణు), సచివాలయాల మండల కన్వీనర్ కట్టా ఏసుబాబు, ఫ్రాన్సిస్, యలమర్తి గాంధీ, వీఆర్‌ఓ, గ్రామ కార్యదర్శి అందజేశారు.

2న సామాజిక తనిఖీ

పెదపాడు: ఈనెల 2వ తేదీ శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్.సూర్యకుమార్ తెలిపారు. ఇటీవల గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై శనివారం ఉదయం 10 గంటల నుంచి ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికలో మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక

భీమడోలు: పోలసానిపల్లికి చెందిన పెనుమాక పవన్‌కుమార్ జాతీయ స్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించాడు. క్రీడాకారుడ్ని బుధవారం రాత్రి గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేనా అభినందించారు. ఉంగుటూరు మండలం నారాయణపురం డిగ్రీ కళాశాలలో పవన్ కుమార్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ప్రతి రోజు ఉదయం పోలసానిపల్లి గీతాంజలి కళాశాలలో కరాటే మాస్టార్ కె.మోహన్ మురళీకుమార్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. నారాయణపురంలో జరిగిన యూనివర్శిటీ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో తన సత్తా చాటాడు. పతకాన్ని అందుకున్నాడు. ఏపీ నుంచి జాతీయ స్థాయి పోటీలకు పవన్‌కుమార్ ఎంపికయ్యాడు. భూపాల్‌లో జరిగే జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నాడు.

తాగునీటికి ప్రాధాన్యం

గణపవరం: గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం ముప్పర్తిపాడులో రూ.50 లక్షలు, వెంకట్రాజుపురంలో రూ.15 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్ సంపు, పైప్‌లైన్ నిర్మాణాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే జల జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గంలోని గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి ఇంటింటికీ తాగునీరు, పైప్‌లైన్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దండు రాము, ఎంపీపీ అర్ధవరం రాము, సర్పంచ్ కర్రి రాధాలక్ష్మి, ఎంపీటీసీ పిల్లి సంతోషం, వైస్ ఎంపీపీ పూసల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల సంక్షేమమే లక్ష్యం

పెదవేగి : చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా అంగన్వాడీ సిబ్బంది పనిచేయాలని పెదపాడు సీడీపీవో కె.విజయలక్ష్మి సూచించారు. పెదవేగిలో గురువారం జరిగిన సెక్టార్ సమావేశంలో ఆమె చిన్నారుల సంరక్షణ, పూర్వ ప్రాథమిక విద్యకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. పెదవేగి సెక్టారు సూపర్వైజర్ సీహెచ్ పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమానికి సమాంతరంగా అభివృద్ధి

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



గణపవరం: వెంకట్రాజుపురంలో ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను గ్రామస్తులకు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



దెందులూరు: సానిగూడెంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కామిరెడ్డి నాని

గణపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి సమాంతరంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం వెంకట్రాజుపురం గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము ఆధ్వర్యాన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధి సీఎం జగన్ ప్రభుత్వంలోనే జరిగిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి వివరాలతో కూడిన సంక్షేమ బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాసుబాబు ఇంటింటికీ తిరిగి గ్రామాభివృద్ధికి సంబంధించిన బ్రోచర్స్‌ను పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. సర్పంచ్ మల్లంపల్లి సురేష్, నాయకులు జుత్తుగ రమేష్, కాకర్ల శ్యామ్, ఆదిమూల శ్రీనివాస్, పుల్లయ్య నాయుడు, ముచ్చర్ల వేణు, వినాయకుడు తదితరులు పాల్గొన్నారు.

సానిగూడెంలో రూ.12 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

దెందులూరు: మైనర్ పంచాయతీ సానిగూడెం గ్రామంలో రూ.12 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికే దక్కిందని వైఎస్సార్ సీపీ దెందులూరు మండలాధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. గురువారం గ్రామంలో సర్పంచ్ శనిపల్లి రామకృష్ణ (విష్ణు), పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఫ్రాన్సిస్ ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం జరిగింది. తొలుత స్థానిక బస్టాండ్ సెంటరులో పార్టీ పతాకాన్ని నాని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను చూసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వణికిపోతున్నారన్నారు. వలంటీర్ల వ్యవస్థ దేశంలో అన్ని రాష్ట్రాల్లో పెట్టాలని ప్రయత్నాలు జరుగుతుంటే ఈ వ్యవస్థ ఉండకూడదని టీడీపీ నాయకులు కోర్టులో కేసు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ, కులం, మతం, వర్గం చూడకుండా అభివృద్ధి, సంక్షేమాన్ని జగనన్న అందిస్తున్నారన్నారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని నాలుగున్నరేళ్లల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ కట్టా ఏసుబాబు, పార్టీ నాయకులు యలమర్తి గాంధీ, రాజేష్, శనిపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ సీఎం జగన్

భీమడోలు: రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. పూళ్ల సచివాలయం నెం.1, నెం.2 పరిధిలో గురువారం సాయంత్రం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. తొలుత గ్రామంలోని సంక్షేమ బోర్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ రామయ్య, ఎఎంసీ చైర్మన్ నీలిమ జూనియర్ హాజరై ప్రసంగించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి ప్రతి ఇంటింటికీ పారదర్శకంగా పథకాల లబ్ధిని చేకూరుస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుని ప్రజా సంక్షేమ పాలన కొనసాగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గొండు కృష్ణ చైతన్య, గంటా శ్రీనివాసరావు, ఆజామ్‌లు, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, ఎఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటకృష్ణారావు, నాయకులు పుప్పాల రామ్మోహనరావు, దాసం మంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంగా మరోసారి జగనన్ననే ఆశీర్వదించాలి

నిడమర్రు: ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అడవికొలను ఓటర్లు ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ కోరారు. గురువారం గ్రామ సచివాలయం-2 పరిధిలోని సూరాయగుడెం, ఎనికేపల్లి గ్రామాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. సత్యకుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో అమలు చేయని సంక్షేమ పథకాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం ఓటర్లు గమనించాలన్నారు. అడవికొలను సచివాలయం-2 పరిధిలో గత నాలుగున్నరేళ్లలో రూ.20 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి గ్రామాభివృద్ధికి సంబంధించిన బ్రోచర్స్‌ను పార్టీ శ్రేణులు పంపిణీ చేశారు, సత్యకుమార్ ఆధ్వర్యాన పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుత రామారావు, జిల్లా సర్పంచ్‌ల చాంబర్ ఉపాధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, ఉప సర్పంచ్ సరిపల్లె త్యాగరాజు, గంధం సుభాష్, పాపోలు సుబ్బారావు, నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల బుజ్జి, ముత్యాల సాయికృష్ణ, పుప్పాల సాయికృష్ణ, ముత్యాల రాంబాబు, నౌడు శివ, దేవదాసు రవికుమార్, ముత్యాల సోమేశ్వరరావు, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి

పెదపాడు: మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ తెలిపారు. మండలంలోని పాత ముప్పర్రు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం జరిగింది. నాయకులు మాట్లాడుతూ నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేయడంతో పాటు గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎం జగన్ ఆవశ్యకతను వివరించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, పార్టీ సర్పాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సర్పంచ్ మెడబలిమి స్వరూపరాణి సంతోష్‌కుమార్, ఘంటసాల మోషే, మెడబలిమి సంతోష్‌కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, గుణుపూరు మహేష్ తదితరతులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా..

పెదవేగి : సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాలకు అండగా నిలిచామని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. గురువారం పెదవేగి మండలం కూచింపూడిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ముందుగా గ్రామ సర్పంచ్ సొంగ ప్రవీణ్, ఎంపీటీసీ కాలి చినబుడ్డియ్య ఆధ్వర్యాన వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియజెప్పాన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే 'వై ఏపీ నీడ్స్ జగన్' ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దిశెట్టి వీర్రాజు, ఎంపీటీసీ కాలి చిన బుద్దియ్య, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు జానంపేట బాబు, పెదవేగి సొసైటీ చైర్‌పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెట్లపల్లి సూరిబాబు, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, మేడికొండ కృష్ణారావు, సచివాలయ కన్వీనర్ మెట్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



భీమడోలు: పూళ్లలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రామయ్య, పార్టీ మండల కన్వీనర్ సత్యశ్రీనివాస్



పెదవేగి: కూచింపూడిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ రమ్య



నిడమర్రు: అడవికొలనులో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న సత్యకుమార్



పెదపాడు: పాత ముప్పర్రులో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్

నదీజలాలతో భక్తాంజనేయునికి అభిషేకాలు

ఉంగుటూరు: భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా గురువారం విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబసభ్యులు ఉదయం నుంచి రాత్రివరకు నిర్విరామంగా పూజలు చేశారు. స్వామివారికి జలాభిషేకం పవిత్ర నదీ జలాలతో నిర్వహించారు. మహిళలు ఇళ్ల నుంచి బిందెలతో నీళ్లు తీసుకువచ్చి స్వయంగా అభిషేకాలు చేశారు. గ్రామ సంబంధ దోష నివారణకు ప్రభూత బలిహరణ కార్యక్రమాన్ని మంత్రి స్వయంగా ఎనిమిది దిక్కులు తిరిగి నిర్వహించారు. శివకేశవులు ప్రీతర్థ్యం కార్తీకమాసంలో జ్యోతులు వెలిగించటం జరిగిందని డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి వివరించారు. మంత్రి కొట్టు సత్యనారాయణ, సాదిని కుమారి, కొట్టు తాతాజీ, కొట్టు విశాల్ దంపతులు పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోపీనాథపట్నం గ్రామ ప్రజలతో పాటు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు నియోజకవర్గాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో ఆ ప్రాంతం మార్మోమోగింది.



పూజలు చేస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ, తాతాజీ కుటుంబ సభ్యులు

నేడు విగ్రహ ప్రతిష్ఠ

శుక్రవారం ఉదయం 10.21 గంటకు భక్తాంజనేయ స్వామి ఏకశిల విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు, కుటుంబ సభ్యులు చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సన్న, చిన్నకారు రైతులకు వరం 'జలకళ'

భీమడోలు: చిన్న, సన్నకారు రైతులకు జలకళ వరంలా మారింది. ఇప్పటి వరకు మెట్ట ప్రాంత రైతులు పడిన సాగునీటి కష్టాలు తీరుతున్నాయి. దీనితో రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అంబర్‌పేటలోని రైతులు బోర్లకు మోటార్లు బిగించుకుని తమ పొలాలకు సాగునీటిని అందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులకు బోర్లు మంజూరు చేసింది. మండలంలోని మెట్ట గ్రామా లైన అంబర్‌పేట, పోలసానిపల్లి, కోడూరుపాడు, దుద్దేపూడి, సూరప్పగూడెం, పూళ్ల ప్రాంతాల్లోని రైతులకు ప్రభుత్వం జలకళ పథకంలో 63 బోర్లు మంజూరు చేసింది. ఇప్పటికే ప్రభుత్వం రూ.1.5 కోట్ల వ్యయంతో వారికి బోర్లు వేసింది. దీనితో 10 ఎకరాల లోపు రైతులకు మేలు జరిగింది. 24 మంది రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకున్నారు. వారిలో 15 మంది రైతులు వాటికి మోటార్లు బిగించుకున్నారు. అంబర్‌పేటలో దోనేపల్లి సోమరాజు తన వరి క్షేత్రంలో గురువారం మోటార్ బిగించుకున్నారు. ఏపీవో కె.పద్మ, సాంకేతిక సహాయకుడు రామిశెట్టి కోదండరామ్మూర్తి పనులను పర్యవేక్షించారు. పొలంలోకి నీరు రావడంతో అతని ఆనందం వ్యక్తం చేశాడు. గతంలో సాగునీరు కోసం ఇతర రైతులపై ఆధారపడేవాడినని, జలకళ తమ పాలిట వరమంటూ లబ్ధిదారుడు సంతోషం వ్యక్తం చేశాడు. దాళ్వా సాగుకు అవసరమైన సాగునీటిని తమ సొంత బోరు నుంచే తోడుకోవడం ఆనందంగా ఉందన్నారు.



అంబర్‌పేటలో దాళ్వా సాగుకు నీటిని తోడుకుంటున్న రైతు సోమరాజు తదితరులు

8 వేల టన్నుల ధాన్యం కొనుగోలు

దెందులూరు: మండలంలోని రైతుభరోసా కేంద్రాల నుంచి 8 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు దెందులూరు మండల వ్యవసాయాధికారి గద్దె రమేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రైతుభరోసా కేంద్రాలకు గోనె సంచులు సరఫరా చేసిందన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా ఏ రైతుభరోసా కేంద్రంలోనైనా ఇబ్బందులు తలెత్తితే రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు

దెందులూరు: గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం దెందులూరు నియోజకవర్గ స్పోర్ట్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని సమిష్టి సహకారంతో విజయవంతం చేయాలని డాక్టర్ మరీదు మనోహర్, మండల చైర్మన్ జక్కుల సురేష్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి గ్రామ సచివాలయాల పరిధిలో వలంటీర్లు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడ్తారన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు దెందులూరు మండలంలో 182 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. అనంతరం ఫిట్ ఇండియా కార్యక్రమంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణారావు, కార్యదర్శి రవి, నియోజకవర్గంలోని 45 మంది ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

భీమడోలు: భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని డీపీవో తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం, గుండుగొలను గ్రామాల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామసభలు నిర్వహించారు. లక్ష్మీపురంలో జరిగిన సంకల్ప యాత్రలో భాగంగా గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది మెగా స్క్రీన్‌పై ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని వీక్షించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా డీపీవో హాజరై మాట్లాడారు. తొలుత గ్రామస్తులు, వివిధ శాఖల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాలు, డ్రోన్ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. గుండుగొలను పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన అవగాహన సదస్సులో వైఎస్సార్ సీపీ నాయకుడు, గ్రామ ఉప సర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, ఈవోపీఆర్‌డీ సుందరి, వైద్యురాలి కె.శ్రీలక్ష్మి, గ్రామ కార్యదర్శులు మురళీకృష్ణ, లావణ్య, బీజేపీ మహిళా నాయకులు శరణాల మాలతీరాణి, ఎం.కృష్ణకుమారి పాల్గొన్నారు.

సౌత్ జోన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

పెదవేగి : సౌత్ జోన్ మహిళల వాలీబాల్ పోటీలకు సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ ఫాదర్ జి.మోజెస్ తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఫాదర్ మోజెస్ మాట్లాడుతూ విజయవాడ డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ డాక్టర్ ఈ.త్రిమూర్తి సారథ్యంలో ఆశ్రం కళాశాల ఫిజికల్ డైరెక్టర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రాజు ఆధ్వర్యాన నిర్వహించిన సౌత్ జోన్ మహిళల వాలీబాల్ ఎంపిక పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు తెలిపారు. ఇంటర్న్‌షిప్ చదువుతున్న ఎస్.తిరుమల, ఎల్.హర్షప్రియ, కేకేవీ సత్యలత, నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థి రమ్య శ్రీ ఎంపికైనట్లు చెప్పారు.

దుస్తుల పంపిణీ

దెందులూరు: కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో గురువారం గ్రామంలోని 50మంది వృద్ధులకు సంస్థ మేజర్ కె.సుబ్బారావు ఆధ్వర్యాన డివిజనల్ కమాండర్ జోషి, డీడీడబ్ల్యూఎం మేరి కుమారి దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి ఏటా సాల్వేషన్ ఆర్మీ చర్చిలో పేదలకు సేవ, సహాయం కార్యక్రమంలో భాగంగా సాల్వేషన్ ఆర్మీ డివిజన్ కమాండర్ ఆదేశాల మేరకు దుస్తులు పంపిణీచేస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు.

మహారాజశ్రీ ఏలూరు 1వ అదనపు జిల్లా కోర్టు ఏలూరు
ఇ.పి.నెం.363 /2019 ఇన్
ఎ.ఆర్.సి.నెం.376/2017

JDR No.1 Vurrinkala VVS Vara Prasad
West Godavari District Unguturu Mandalam, Pentapadu, Sub-District, Venkatadri Apparaopuram, Minor Grama Panchayat and Village accounts, Ziroyit dry Land Covered by R.S.No.109/1, out of total extent of Ac.0.83 cents and extent of 123.0.0 sq.yds or 102.0.0 sqmts. together with RCC building bearing near by Door No.2-2 is
BOUNDED BY :
East : Site of V.Ramarao 26.0 ft
South : Road 42.6 ft
West : Irrigation Canal 26.0 ft
North : Site of S.Veerraju 42.6 ft
with all easementary rights over the schedule immovable property for ingress and egress.
D.H.R Value : Rs. 15,00,000/-
AMIN Value : Rs. 30,00,000/-
(1వ అదనపు జిల్లా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
KVSNR GOPAL, Advocate
Eluru

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నారాయణపురంలో గడప గడపకు మన ప్రభుత్వం



నారాయణపురంలో అభివృద్ధి, సంక్షేమ వివరాల ఫ్లెక్సీని ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: పేదల కోసం కరోనా అడ్డొచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలు అమలు చేశారన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని ఉంగుటూరు శాసన సభ్యుడు పుప్పాల వాసుబాబు అన్నారు. నారాయణపురంలో గురువారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని అన్నారు. జనవరి నుంచి పింఛన్ రూ.3 వేలు ఇవ్వబోతోందని వాసుబాబు వెల్లడించారు. ఇచ్చిన మాట కోసం ఎన్ని కష్టాలనైనా ఎదొర్కొని నిలబడిన సీఎం జగన్ వెంటే నడవాలని వాసుబాబు ప్రజలను కోరారు. ఆయనకు తప్ప ఎవరికి ఓటేస్తామని ప్రజలు బుదులు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మరడ మంగరావు, అడపా శ్రీను, ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, బళ్ల త్రిమూర్తులు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ పంచాయితీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు, ఎంపీడీవో ప్రేమాన్విత, ఏపీఓ పద్మావతి, కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మరడ మంగరావు ఆధ్వర్యాన రూ.36.27 కోట్లతో జరిగిన సంక్షేమం, అభివృద్ధి పథకాలు వివరిస్తూ రూపొందించిన ఫ్లెక్సీని ఎమ్మెల్యే వాసుబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకలు పాల్గొన్నారు.